

స్ట్రాంగ్ రూమ్ వద్ద భారీ భద్రత

మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 28 ఏప్రిల్, 2024 | పేజీలు : 5

# రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**
**బిఆర్ఎస్, సిపిఎం నుండి కాంగ్రెస్‌లో చేరికలు**



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి చెందుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ, మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తానని ఆయన చెప్పారు. కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో ఉండి, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోనీ క్యాంప్ ఆఫీస్ లో చౌటుప్పల్ మున్సిపాలిటీలోని బిఆర్ఎస్, సిపిఎం పార్టీలకు చెందిన పలువురు నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చౌటుప్పల్ మునిసిపల్ , సిపిఎం పార్టీకి చెందిన మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ కుమార్, వార్డు శాఖ కార్యదర్శిలు దేప రాజు, ఎర్రసాని సతీష్, మొగుదాల రాములు, దేప నరేష్, మైలారం శ్రీశైలం, తిరుమలేష్, రాంప్రసాద్,బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది ఉడుగు శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు ఉడుగు రమేష్, గోషిక నరసింహ, జోర్కే నగేష్, బొల్లమోని శ్రీకాంత్, దొడ్డి గణేష్ లతోపాటు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ, ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, సందగల్ల సతీష్, మాజీ వైస్ ఎంపీపీ బొంగు జంగయ్య తదితరులు పాల్గొన్నారు.




# మేడే వేడుకల్లో కార్మికులు పాల్గొనాలి

**ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి**

**ప్రజాపక్షం /నల్లగొండ :** జిల్లా వ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాల్లో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. 138వ మేడే దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి నల్లగొండ జిల్లా కార్యలయంలో గోడ పత్రికలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక పండుగగా మేడేని భావిస్తారని మే 1వ తేదీన అంతర్జాతీయంగా దాదాపు 180 దేశాలు మేడే దినోత్సవాన్ని జరుపుకుంటాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. 1886 వ సంవత్సరంలో పని గంటల కొరకు చికాగోలో మొదలైన పోరాటంలో కార్మికుల రక్తం నుండి ఉద్భవించిందే ఎర్రజెండా అన్నారు. దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఇతర కార్మిక సంఘాలు వారి వారి జెండాలను సృష్టించుకున్నారని కేవలం ఎర్రజెండా మాత్రం కార్మికుల రక్తం నుంచి ఉద్భవించిందన్నారు. భారతదేశంలోకి మొదటిసారిగా ఏఐటియుసి ద్వారానే ఎర్రజెండా వచ్చిందన్నారు. 104 సంవత్సరాల సుదీర్ఘమైన చరిత్ర కలిగిన ఏకైక సంఘం ఏఐటియుసినే అని ఆయన కొనియాడారు. మేడే స్ఫూర్తితో భవిష్యత్తులో కార్మికుల హక్కుల సాధనకై పోరాడాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. జిల్లా కోశాధికారి డి వెంకటేశ్వర్లు, వి లెనిన్, గుండె రవి, ఎండి జానీ , యూసఫ్, మదార్, దస్తగిరి, బుర్రి రాములు, పి యాదయ్య, నాగరాజు, కొండ రాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

**జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే**



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకోని సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు జిల్లా ఎస్‌పి రాహుల్ హెగ్డే తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇతరుల గురించి అనుచిత పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మీడియా మానిటరింగ్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి సోషల్ మీడియా సైట్ వాట్సప్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్‌లలో అనుచితమైన వ్యాఖ్యలు, పోస్టింగ్‌లు పెట్టవద్దని హెచ్చరించారు.



నా వద్దకు రాకండి.. నేనే మీ వద్దకు వస్తా

2లో




కార్మిక హక్కులు కాలరాస్తున్న బిజెపి

మెయిన్‌లో...

# రైతులు పంట పొలాలకు నిప్పు పెట్టవద్దు

**హరితహారం మొక్కలకు నిప్పు పెడితే కఠిన చర్యలు తీసుకుంటాం**

**ప్రజాపక్షం/మునగాల :** రైతులు వరి పంటకు నిప్పు పెట్టవద్దని, ఒక వేళ పంట పొలాలకు నిప్పు పెడితే అవి హరితహారం మొక్కలకు అంటుకుని చెట్లు చనిపోయే ప్రమాదం ఉందని అలాంటి రైతులపై కఠిన చర్యలు తీసుకుంటామని కోదాడ ఆర్డీవో సూర్యానారయణ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, వ్యవసాయ అధికారులకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు పంట పొలాలకు నిప్పు పెడితే వరి పొలంలోని చిన్న చిన్న పురుగులు చనిపోయే భూసారం పడిపోతుందని, పంట దిగుబడి సరిగారాదని, ఒక వేళ పెట్టినా రైతులు వారి పొలం వరకే నిప్పు పెట్టుకోని జాగ్రత్తలు పాటించాలని, హరితహారం మొక్కలకు అంటుకుని అవి చనిపోతే రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, ఎఎస్ఐ శ్రీనివాస రెడ్డి, ఎంపీవో భూపాల్‌రెడ్డి, ఎవో అనిల్‌కుమార్, ఎఇవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులు ఎవరు కూడా వరి పొలాలకు నిప్పు పెట్టవద్దని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. శనివారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు అవగాహన తరువాయి 5లో

## వివాహ వేడుకల్లో పాల్గొన్న గోదా శ్రీరాములు



**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండల కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్‌లో శనివారం సీపీఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య కుమార్తె వివాహ వేడుకల్లో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి.ఇమ్రాన్, పార్టీ శ్రేణులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు కార్యక్రమంలో మండల కార్యదర్శులు ఉట్కూరి నరసింహా, అన్నపు వెంకట్, ప్రజాపక్షం విలేకరి ఎండి.గౌస్, ప్రజాతంత్ర విలేకరి శివరాత్రి రమేష్, నాయకులు బాలగోని మల్లయ్య, గంగాపురం వెంకటయ్య, వీరమల్ల ముత్తయ్య, రచ్చ యాదగిరి, గండుగుల రాములు, సాల్వేరు అశోక్, బావండ్లపల్లి బాలరాజు, నంగునూరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఎంఎల్‌ఏ ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/ రామన్నపేట :** పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు శ్రీనివాస్ మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం మృతుని కుటుంబానికి



రూ.20వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా అందచేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి.జమీరొద్దిన్, ఎంపీటీసీ ఎండి.రేహాన్, జెల్లా వెంకటేశం, సాల్వేరు లింగం, గోదాసు పృద్వీరాజ్, మోటె రమేష్, సబ్బు రాజు, అల్లం ధర్మానందం తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గోవింద్‌కు విప్లవ జోహార్లు




**ప్రజాపక్షం/కోదాడ :** పట్టణంలోని లాల్‌బంగాల్లో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ వీసాల గోవిందు 12 వర్ధంతి సభను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా కామ్రేడ్ గోవిందు చిత్రపటానికి అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, కామ్రేడ్ వీసాల మంగమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఉదయగిరి మాట్లాడుతూ కామ్రేడ్ గోవిందు భూమి,భుక్తి,పీడిత ప్రజల విముక్తి కోసం దోపిడి వ్యవస్థ అంతం కోసం నక్సల్బరీ మార్గాన పయనించిన వ్యక్తి అని అన్నారు. ఈ వ్యవస్థ మారాలని,అసమానతలు పోవాలని అణగారిన ప్రజల పక్షాన సాగే అనేక విప్లవోద్యమాలలో నేను సైతం అంటూ కదిలిన సాహసి అన్నారు రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధరల కోసం,కూలీల రేట్ల పెరుగుదల కోసం ఇలా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై హుజూర్‌నగర్, కోదాడ ప్రాంతాలలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలలో అగ్రభాగాన నిలిచి పోరాడిన వ్యక్తి అన్నారు.పోరాటాలద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని నమ్మిన వ్యక్తి అని,పాలకవర్గ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నించడమే కామ్రేడ్ గోవిందుకు అర్పించే నిజమైన నివాళని తెలియజేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు, విజయ్, మైసయ్య, వీరబాబు, సైదులు,గోపి, సలీం పాల్గొన్నారు.

# నా వద్దతు రాకండి.. నేనే మీ వద్దకు వస్తా

**ప్రజాపక్షం/సూర్యాపేట :** ప్రజలు తమ సమస్యలు తెలుపుకునేందుకు రాకండి అని నాకు కబురు చేస్తే మీ వద్దకే నేను వచ్చి అక్కడిక్కడే పరిష్కరిస్తానని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తాళ్ళగడ్డకు చెందిన బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్యతో పాటు మరో 100 మంది ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో సాంకేతికంగా తాను ఓడినప్పటికి నైతికంగా గెలిచానని చెప్పారు. పదేళ్లు మంత్రిగా పని చేసిన ఆయన వెంట పది మంది లేరని నా ఇంటి వద్ద వందల మంది తమ సమస్యలను చెప్పుకునేందుకు వస్తారన్నారు. నాటి పాలకుల వల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పట్టారని, నేడు కాంగ్రెస్ అధికారంలో వచ్చిన తరువాత పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా నిమిషాల్లోనే సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలపై 15రోజులకు ఒకసారి సమీక్ష



సమావేశం ఏర్పాటు చేసి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. త్వరలో జిల్లా ఇన్ చార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డిలను నియోజకవర్గానికి తీసుకవచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వం అందించి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరు అందేలా కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, నాయకులు శనగాని రాంబాబు గౌడ్, కొండపల్లి దిలీప్ రెడ్డి, ఎస్ రాములు, జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక

**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు నాగలక్ష్మి, మెరుగు రోశయ్యతోపాటు మరో 11 మంది కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు మొత్తం 28 మంది హైద్రాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో శనివారం ఉదయం కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌లు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భార్గవ్, అతని అనుచరుల చేరికను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, తమ అనుమతి లేకుండా పార్టీలో ఎలా చేర్చుకుంటారని కాంగ్రెస్ అధిష్టానాన్ని ఫోన్‌లో నిలదీశారు. వారి చేరికను రద్దు చేయాలని కోరడంతో టీపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ వారి చేరికను రద్దు చేస్తూ లెటర్‌ను విడుదల చేశారు. ఎమ్మెల్యేతో చర్చించిన తరువాత చర్యలు తీసుకుంటా



మని అప్పటివరకు వారి చేరిక తాత్కాలికంగా నిలుపుదల చేసినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ మాట్లాడుతూ అధిష్టానం సూచన మేరకు వారిక చేరిక చెల్లదంటూ ప్రకటించారు. దీంతో ఉదయం చేరిన వారికి మధ్యాహ్నం బ్రేక్ పడింది. అయితే అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో గోడ దూకే నాయకుల్లారా ఖబర్ధార్ అంటూ పట్టణంలోని పలు చోట్ల ఫ్లెక్సీలు వెలిశాయి. ఆ ఫ్లెక్సీలు పలువురు మహిళలు పేడ కొట్టగా పలువురు చెప్పులదండలు వేశారు.

## సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయండి



**ప్రజాపక్షం/నాంపల్లి :** పేదల గుర్తు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ పోరాటాల వైపు నడిచే ఎర్ర జెండా సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ప్రజలను కోరారు. శనివారం నాంపల్లి మండలం కేతేపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ ప్రజలపై నిత్యవసర ధరలను పెంచి దగా చేస్తూ ఇచ్చిన హామలను అమలు చేయకుండా కోటీశ్వరులను శతకోటీశ్వరులను చేసి ప్రజా సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆయన కోరారు. సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, కేతేపల్లి శాఖ కార్యదర్శి పల్లెటి వెంకటయ్య, ఈశ్వరయ్య, నరేష్, యాదయ్య, ఎల్లయ్య, యాదయ్య, అలివేలు, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/నాంపల్లి :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందని తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం శ్రామికుల కోసం కర్షకుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం పేద వర్గాల కోసం పార్టీ పోరాటం కొనసాగుతుందని సుంకిశాల మాజీ సర్పంచ్ బాషిపాక రామన్న తెలిపారు. పార్టీ ఆవిర్భావం సందర్భంగా గ్రామంలో బిఆర్‌ఎస్ జెండాను ఎగురవేయడం జరిగింది. మాద లచ్చయ్య, ఎడమ మల్లేష్, మద్ది నగేష్, పల్లపు శోభన్‌బాబు, శ్రీరాములు, శ్రీనయ్య, లక్ష్మ య్య, ఎల్లయ్య, జంగయ్య, దేవేందర్, కిరణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే రైతు సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కిషన్ మోర్చా అధికార ప్రతినిధి బందెలా సుభాష్ పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలే కాక రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతులకు 15 వేల రూపాయలు మహిళ కూలీలకు 12 వేల రూపాయలు పంట బోనస్ 500 రూపాయలు చెల్లిస్తానని హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత అధికారం చేపట్టి రైతులను విమర్శించిందని మండిపడ్డారు కేంద్రంలో నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగేష్, కిసాన్ మోచ పట్టణ అధ్యక్షులు హనుమంతు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్ రెడ్డి నరసింహారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు, ఉపాధ్యక్షులు మురళి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసు నమోదు

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట టెంపుల్ పైన యాదగిరి అనే కొబ్బరికాయలు అమ్మే వ్యక్తి దర్శనానికి వచ్చిన 10 మంది భక్తుల దగ్గర నుంచి తొందరగా దర్శనం చేపిస్తాని 1500 రూపాయలు తీసుకుని ఐదు టికెట్లు కొనుక్కొని దర్శనానికి తీసుకెళ్లే సమయంలో టెంపుల్ ఉద్యోగి అయిన మనోహర్ రావు ప్రశ్నించగా అతనితో వాగ్వాదం చేసినారు. మరియు అట్టి భక్తులు స్థానికలు అని ఆలయ ఉద్యోగులను తప్పుదోవ పట్టించి చిట్టీలు రాయించుకుని ఆలయ ఆదాయానికి గండి కొట్టినాడు. ఇట్టి అంశాల పైన ఆలయ ఈవో భాస్కర్ గారు దరఖాస్తు ఇవ్వగా చీటింగ్ మరియు విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడం అనే అంశాల పైన కేసు నమోదు చేయడం జరిగింది.

## ప్రతి ఓటర్‌కు స్లిప్‌లు పంపిణీ చేయాలి

**ప్రజాపక్షం/నడిగూడెం :** ప్రతి ఇంటికి ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని మండల తహసీల్దార్ హేమమాలిని బిఎల్‌వోలకు సూచించారు.శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్‌లెవల్ అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్లు ఓటర్ కార్డుతో పాటు ఓటర్ స్లిప్పులను తీసుకుని పోలింగ్ కేంద్రాలకు ఓటు వేసేందుకు రావాలని సూచించారు.సిరిపురం గ్రామంలో ఎంపి ఎన్నికలకు సంబంధించిన ఓటరు స్లిప్పులను బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఓటర్లందరూ తప్పనిరిగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, బిఎల్‌వోలు ఆర్.సతీష్ కుమార్, వట్టికూటి శ్రీలక్ష్మి ,యల్లగొండ నిర్మల, కొత్తపల్లి శైలజ పాల్గొన్నారు.

## దాసరి సేవారత్న అవార్డుకు చల్లా బ్రదర్స్ ఎంపిక





**ప్రజాపక్షం/సూర్యాపేట :** సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉండి అందరి మన్ననలు పొందుతున్న జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారులు, చల్లా కన్‌స్ట్రక్షన్స్ అధినేతలు చల్లా లక్ష్మీ కాంత్, చల్లా లక్ష్మీ ప్రసాద్‌లు ఎంతో ప్రతిష్టాత్మకమైన దాసరి సేవా రత్న అవార్డుకు ఎంపికయ్యారు. హైద్రాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో మే 1న నిర్వహించే తెలుగు ఫిల్మ్ చాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలుగు దర్శకుల మండలి, మా అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సౌజన్యంతో నిర్వహించే కార్యక్రమంలో సినీ, రాజకీయ ప్రముఖుల చేతులమీదుగా అవార్డులు అందుకోనున్నారు. చల్లా బ్రదర్స్ ఎంపిక పట్ల పట్టణ ప్రముఖులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆత్మగౌరవం, అభివృద్ధి కోసమే బిఆర్‌ఎస్ ఆవిర్భావం



**ప్రజాపక్షం/తుంగతుర్తి (నాగారం) :** ఆత్మ గౌరవం, అభివృద్ధి కోసమే బిఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భవించిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కేక్ కట్ చేసి బిఆర్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పుట్టుక సంచలనం, దారి పొడవునా రాజీలేని యుద్ధమే చేశామన్నారు. మాజీ సిఎం కెసిఆర్ సారధ్యంలో బిఆర్‌ఎస్ పార్టీ ప్రస్థానం అనితర సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు మేడే జరుపుకోవాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ప్రజావ్యతిరేక మతోన్మాద ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా 138వ మేడే కార్మికులు జరుపుకోవాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు పట్టణంలోని స్థానిక బస్టాండ్ సమీపంలో మేడే పోస్టర్‌ను ఆవిష్కరించి సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పంజాల మురళి, నీల అర్జున్, ఇక్కిరిసిద్ధులు బిరయ్య, ఎలగందుల సిద్ధులు, మడిపల్లి రమేష్, ఆంజనేయులు, బిక్షపతి, శ్రీను, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మకు బియ్యం అందజేత

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గొలుసుల దుర్గయ్య అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు 50 కిలోల బియ్యం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య, వెంకటేష్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకరయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల దశరథ, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సైదిరెడ్డిని గెలిపించాలని ప్రచారం

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మండలంలోని దాచారం గ్రామంలో 243 వ బూత్‌లో మండల కోఆర్డినేటర్ ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో జోరుగా బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోదీ ని ప్రధాన మంత్రిని చేయాలని నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి నల్లగొండ ఎంపిగా గెలిపించి నల్లగొండ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాచారం బూత్ అధ్యక్షులు నల్లబోతు సైదులు, ఆవుల చంటి ,ప్రసాద్ ,వెంకన్న, రామ్ రెడ్డి, మల్లేష్ ,వెంకట్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## జనార్ధన్‌రావుకు నివాళులు



**ప్రజాపక్షం /నల్లగొండ టౌన్ :** రోడ్డు ప్రమాదంలో మరణించిన పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు దశదినకర్మలో మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, ఎం ఎల్ సి ఎంసీ కోటిరెడ్డి,నల్లగొండ టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ తదితరులున్నారు.

## ప్రశ్నించేవారు లేకుంటే సమాజం అధోగతి పాలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** ప్రశ్నించే వారు లేకుంటే సమాజం అధోగతి పాలవుతుంది, తప్పుడు ఆలోచన లేరాజ్యమేలు తాయి సిపిఎం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నీకి సిపిఎం అభ్యర్థిగా ప్రజా ఉద్యమ నాయకుడైన ఎండి జాంగిర్ గెలిపించాలని సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నరసింహ ప్రజలని కోరారు. శనివారం భువనగిరి మండలం చీమల కొండూరులో సిపిఎం భువనగిరి మండల కార్యదర్శి దయ్యాల నరసింహ సమావేశంలో మాట్లాడరు. గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు రాజకీయాల్లో జీవితంలో అనేక సవాలను ఎదుర్కొని నిజాయితీగా ప్రజా సమస్యలపై పోరాటమే దినచర్య కొనసాగుతున్న ఎండి జాంగిర్ ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య, సిపిఎం శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు, నాయకులు రావుల పోశయ్య, జయమ్మ, జయమ్మ, మల్లయ్య శ్రీశైలం, బిక్షపతి పద్మ, ఎల్లమ్మ, కాశమ్మ లక్ష్మి , రజిని మల్లమ్మ, ఉన్నారు.

## ఒంటిపై డీజిల్ పోసుకుని మహిళ ఆత్మహత్య



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** క్షణికావేశానికిలోనై ఒంటిపై డీజిల్ పోసుకొని నిప్పంటించుకొని ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆరెగూడెం గ్రామానికి చెందిన ఉయ్యాల పున్నమ్మ(42) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం కూలి పనులకు వెళ్లి ఇంటికి వచ్చారు. భర్త ఉయ్యాల శ్రీనివాస్ సిమెంటు రింగులు, జాలీల పనులు చేస్తుంటాడు. సిమెంటు రింగుల పనులకు అవసరమైన దస్టును జల్లెడ పడదామని భార్యతో చెప్పాడు. పొద్దంతా అలసిపోయి వచ్చానని భర్తతో చెప్పింది. ఒక్కడే దస్టును జల్లెడ పట్టే పని చేసుకుంటుండగా క్షణికావేశానికి లోనై ఇంట్లో ఉన్న డీజిల్ ను ఒంటిపై పోసుకొని నిప్పంటించుకుంది. మంటలకు తట్టుకోలేక కేకలు వేయడంతో గమనించిన భర్త మంటలు ఆర్పే ప్రయత్నం చేశాడు. మంటలు ఉధృతమవడంతో పున్నమ్మ తీవ్రంగా గాయపడింది. వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతురాలికి కూతురు, కొడుకు ఉన్నారు. కూతురు వివాహం జరిగింది. మృతురాలి తమ్ముడు ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ అశోక్ రెడ్డి పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ ఎస్సై లక్ష్మణ్ తెలిపారు.

## తెలంగాణ ప్రజలకు కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష



**ప్రజా పక్షం/చౌటుప్పల్ :** తెలంగాణ ప్రజలకు కేసిఆర్ పాలనే శ్రీరామరక్షనీ చౌటుప్పల్ సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 27వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని చౌటుప్పల్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు నిరంజన్ గౌడ్ పార్టీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం జరగాలని భావించి కెసిఆర్ పార్టీ స్థాపించారని తెలిపారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత కెసిఆర్ కి దక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రజలందరికీ న్యాయం జరిగిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నాలుగు నెలల పరిపాలనలో రాష్ట్రంలో ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. పరిపాలన దక్షత కలిగిన కేసీఆర్ తెలంగాణకు గుండెకాయ అని కొనియాడారు. భువనగిరి ఎంపీగా పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మండల ప్రధాన కార్యదర్శి ఢిల్లీ మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన వెంకటేశం, రామాలయం మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు ముప్పిడి శ్రీనివాస్, ఎండి ఖలీల్, శ్రీకాంత్, నరేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టుషాపుపై కేసునమోదు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని జానకీపురం గ్రామంలో ఏటువంటి అనుమతులు లేకుండా ఎలెక్షన్ కోడ్ అమలులో ఉన్నందున మద్యం అమ్ముతున్న నర్సింహులు రాంబాబు తండ్రి భిక్షం ఇంట్లో వెతకగా 15 బీర్లు, ఫుల్ బాటిల్ 1, ఓసి ఫుల్ బాటిల్‌ను సీజ్ చేసి కేస్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మతతత్వ పార్టీలను తరిమి కొట్టండి



**ప్రజాపక్షం/చిట్యాల :** మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్న పార్టీలను ప్రజలు, ఓటర్లు తరిమి కొట్టాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, వెలిమినేడు, నేరడ, చిట్యాల, శివనేనిగూడెంలలో శనివారం ఆయన ప్రచారాన్ని కొనసాగించారు. మతం పేరుతో రాజకీయం చేస్తూ ఐకమత్యంగా ఉన్న భారత సమాజాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా బిజెపి నాయకులు ప్రవర్తిస్తున్నారని, ఉద్రేక పూర్వక ప్రసంగాలు చేస్తూ లబ్ధిపొందాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో కార్మిక, కర్షక, మధ్య తరగతి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలమయ్యిదన్నారు. మోదీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలు, జాతీయ బ్యాంకులలో తీసుకున్న రుణాలు, లక్షల కోట్ల రూపాలయలను మాఫీ చేసి రైతాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసిందని జహంగీర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బొంతల చంద్రారెడ్డి, అరుణ జ్యోతి, జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, జిట్ట సరోజ, నాయకులు అరూరి శ్రీను, మెట్టు నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

## జాహంగీర్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి జాంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పార్టీ పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. శనివారం ఆలేరు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీతోపాటు పలు కాలనీలో ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, డివైఎఫ్ఐ నాయకులు విప్లవ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం సిపిఎం అభ్యర్థిని గెలిపించండి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండలంలోనీ పుల్లయుగూడెం గ్రామంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని కోరుతూ ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ, కులాలు మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ పరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థ కొమ్ము కాస్తున్న పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్య, వైద్యం, సాగు, త్రాగు నీరు, కార్మిక, నిరుద్యోగ తదితర సమస్యలపై అనేక పోరాటాలు చేసి, పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమం ను నుండి యువజన, ప్రజా సమస్యలపై యాదాద్రి జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్ల స్థలాల పోరాటాలను నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు భాషబోయిన బుగ్గయ్య, బత్తిని లింగయ్య, బత్తిని స్వామి, చంద్రయ్య, ఉడుతల యాకమ్మ, అండాలు, బత్తిని పూలమ్మ, రామ నరసయ్య, జయమ్మ, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కలిగి ఉండాలి



**ప్రజాపక్షం/మునగాల :** రైతులకు పూర్తి స్థాయిలో వివరించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి తీగల నాగయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని నర్సరీ ఆయిల్‌ఫామ్ సాగుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం 202425 సంవత్సరంలో జిల్లాకు విధించిన సాగు లక్ష్యం సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. జిల్లాలో నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకునేలా చూడాలని, వరంపంటకు ప్రత్యామ్నయంగా ఆయిల్‌ఫామ్ సాగుచేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఉద్యాన అధికారి కన్న జగన్, పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ జిల్లా మేనేజర్ హరిష్, జూనియర్ మేనేజర్ శశికుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు వి.అశోక్, సాయికుమార్, స్రవంతి, రంగు ముత్యంరాజు, భద్రచలం, సుధాకర్‌రెడ్డి, లక్ష్మణ్, నరేష్, సైదిరెడ్డి, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సహజసిద్ధ కూరగాయల సాగు ఆరోగ్యకరం



**ప్రజాపక్షం/మునగాల :** రైతులు సహజసిద్ధ పద్ధతులతో కూరగాయలు సాగు చేసుకోవడం పట్ల ప్రజలకు మంచి ఆరోగ్యం కలుగుతుందని సిరి పౌండేషన్ వ్యవస్థాపకులు మొలుగూరి గోపయ్య అన్నారు. శనివారం మునగాల మండల కేంద్రంలో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు కూరగాయల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల పిచికారితో రైతులకు అధిక ఖర్చు పెరుగుతుందని, కూరగాయలను ఆహారంగా తీసుకోవడం వల్ల ప్రజలకు రోగాల బారీన పడే అవకాశం ఉందన్నారు. ప్రతి రైతు ఎలాంటి రసాయనాలు వాడకుండా మనకు అందుబాటులో ఉండే సహజసిద్ధమైన పద్ధతులలో సాగు చేయాలని, అందుకు పశువులు ఎరువు, జీవామృతం, ఘన జీవామృతం వాడలని, కూరగాయలలో ఆశించే చీడపీడల నివారణకు వేప గింజల ద్రావణం, నీమస్త్రం పంట దిగుబడి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాపారావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : నల్గొండ పార్ల మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రె డ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని మన కార్యాలయమనందరి కార్యాలయంలో ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో చిన్నఅడిశర్లపల్లి, చింత కుంట్ల గ్రామాలకు చెందిన 60 కుటుంబాలు ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంఎల్‌ఎ బాలునా యక్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండల పరిధి లోని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఐక్యతతో కలిసి మేలసి ఉండి ఎంపి అభ్యర్థికి మండలం నుండి భారీ మెజార్టీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటే శ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, ఎంపిటిసిలు జగన్, రాణీరాజు నాయక్, జాగటి సుమలత భాస్కర్, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, పార్టీలో చేరిన వారిలో పంది వెంకులు, శవ్వ శ్రీనయ్య, ముచ్చర్ల రాజయ్య, పోషమోని శ్రీను, కుంభం రామ కృష్ణ, శవ్వ చిన్న వెంకటయ్య, కూర సాలయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాపక్షం/ శాలిగౌరారం : బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్య క్షుడు అయితగోని వెంకన్న గౌడ్, మాజీ అధ్య క్షుడు కట్టా వెంకటరెడ్డి, మామిడి సర్వయ్య, దుబ్బ వెంకన్న, శేఖర్ బాబు, దాసరి వెంకన్న, మహేశ్వరం వెంకన్న, పాక యాదయ్య ,బట్ట వీరబాబు, నారగోని వీరయ్య, రాపాక రాజు, చిర్రబోయిన శ్రీనివాస్, బాకీ వెంకన్న, బోడ నరసయ్య, దొనకొండ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి పట్టం కట్టాలి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : భాజపాకు వరు సగా మూడవ సారి పట్టం కట్టాలని నల్గొండ పార్లమెంట్ భాజపా ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని చౌరస్తాలో ఎన్నికల సందర్భంగా భాజపా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు వారసత్వ రాజకీ యాలను పక్కన పెట్టి కమలం పువ్వుకు ఓటు వేసి దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. పువ్వు గుర్తుకు ఓటు వేసి నరేంద్ర మోడీని ప్రధాన మంత్రిని చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా ఎస్సి మోర్చా నాయకులు లాలునాయక్, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, నక్క వెంకటేశ్వర్లు, వస్కుల సుధాకర్, మండల అధ్యక్షుడు బొడిగె సాంబశి వగౌడ్, మండల ఉపాధ్యక్షుడు కుంభం యాద గిరి గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు వరికు ప్పల వెంకటయ్య, జంగిటి మల్లేష్, నీలకంఠం గోపి, విజయ్‌కుమార్, భరత్, తారయ్య, గంట శ్రీను, అంజినాయక్, జహీర్ పాల్గొన్నారు.

# గోడ దూకేందుకు బిఆర్ఎస్ నాయకులు సిద్ధం

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి : గత బిఆర్ఎస్ ప్రభు త్వంలో పదేళ్లపాటు దర్జాగా పైరవీలు చేసుకుని పద వులను వెలగబెట్టిన అనేకమంది (గోడమీది పిల్లులు) గోపీలు అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోవడంతో కాంగ్రెస్ గోడ దూకేందుకు మంతనాలు జరుపుతు న్నారు. అధికారం ఉన్నా లేకున్నా పార్టీని నమ్ముకొని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అధికార పార్టీ నాయకులు పెట్టే బాధలను సైతం తట్టుకొని పార్టీ కోసం పని చేస్తున్న ఆ శ్రేణులంతా బిఆర్ఎస్ నుంచి వచ్చే నాయకు లను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ పట్టుబడుతున్నారు. అయినా సొంత పార్టీ నాయకులను వీడి కాంగ్రెస్ నాయకుల చుట్టూ మండల బిఆర్ఎస్ జడ్‌పిటిసి, జడ్‌పి జిల్లా వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులుతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేస్తు న్నారు. ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుమారుడు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసే కార్యక్రమం జిల్లా కేంద్రంలో నిర్వహిం చారు. సీనియర్ మాజీ మంత్రి జానారెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజర య్యారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యా లయంలో జడ్‌పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులుతో పాటు మరికొంత మంది కాంగ్రెస్ నాయకులు ప్రత్యక్షం కావ దంతో అందరూ అవాక్కయ్యారు. ఒకవైపు మీడియా కంట పడకుండా తీవ్ర ప్రయత్నం చేశారు. మరో రోజు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిపై తుంగ తుర్తి మాజీ ఎంఎల్‌ఎ గాదరి కిషోర్ మీడియా ద్వారా విరుచుకుపడటంతో దానిని ఖండిస్తూ సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కెసిఆర్ ఫ్లెక్సీ కన్పించకుండా గుడ్డలు అడ్డుపెట్టి ప్రెస్‌మీట్‌లో కిషోర్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు. అయితే పెద్దులు బిఆర్ఎస్‌లో ఉన్నారా..? కాంగ్రెస్‌లో ఉన్నారా..? ఆ ప్రాంత ప్రజలు అవాక్కవుతున్నారు. ఇది లావుంటే నాగార్జునసాగర్ నియోజకవర్గంలో పెద్ద యన జానారెడ్డి ఓడిపోయిన వెంటనే అండగా ఉండా ల్సిన ప్రధాన అనుచరులంతా కాంగ్రెస్ పార్టీని వీడినప్పు టికిని గ్రామస్థాయి కార్యకర్తలు పార్టీకి అండగా ఉండి తిరిగి అధికారంలో తీసుకురావడానికి అనేక వడి దుదు కులు ఎదుర్కొన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే గోపీల తీరుతో విసిగి వేసారిన గ్రామస్థాయి కార్యకర్తలు మాత్రం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో చేరే నాయకుల్ని దగ్గరికి రానివ్వ వద్దంటూ పెద్దాయన జానారెడ్డి వద్ద కార్యకర్తలు గట్టిగానే గళం వినిపిస్తు న్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పెద్దలు చేరికలకు ఒకవైపు సైగ చేస్తూ మరోవైపు పార్టీ కార్యకర్తలను బుజ్జగించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలు స్తుంది. కాంగ్రెస్ కార్యకర్తల విముఖతకు గురైన కొంత మంది బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పార్లమెంట్ ఎన్ని కల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి సంఘీభావం తెలుపుతామంటూ ప్రకటించడం గమనార్హం. కాగా బిఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్న వారిని, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలని సమన్వయ పరచడం కాంగ్రెస్ నియోజకవర్గ నాయకత్వానికి కొత్త తలనొప్పిని తెచ్చిపె డుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## కమలా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎస్‌డిహెచ్‌హెచ్

ప్రజాపక్షం/నందికొండ : వైద్య సేవల కొరకు నమ్ము కంతో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేద ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించా లని ఎస్‌డిహెచ్‌హెచ్ మాత్రు నాయక్ వైద్యులకు వైద్య సిబ్బందికి ఆదేశాలు జారిచేసారు . శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను ఆయన పరిశీలించి రోగులతో మాట్లాడారు. వైద్యం ఎలా అందు తుందని, భోజన సదుపాయం కల్పిస్తున్నారా లేదా అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డ్ లో రోగులకు అసౌకర్యం కలగకుండా కూలర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అనంతరం ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. రికార్డులు, సిబ్బంది హాజ రును తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సకా లంలో హాజరై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు



ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వైద్య సేవలు అందించాలని లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అవసరమైతే మెమోలు కూడా ఇవ్వటం జరుగుతుందని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్ భాను ప్రసాద్ నాయక్, డాక్టర్లు అమృత్ నాయక్, చక్రవర్తి, ఎ.ఒ ఖాజీమొద్దిన్. సూపరిం టెండెంట్ వెంకట్ రెడ్డి, యు డి సి శాంసన్, స్టాఫ్ నర్సులు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్న బిఆర్ఎస్

ప్రజాపక్షం/నల్లగొండ : తెలం గాణ రాష్ట్ర సాధన కోసం అహర్ని శలు అలుపెరుగని ఉద్యమాలు చేసిన బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్ట బోతుందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎంఎల్‌ఎ గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సంద ర్భంగా హైదరాబాద్ రోడ్డులోని



విటి కాలనీలో గల పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్య క్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఎ రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ జెండాను ఎగురవేశారు.ఈ సంద ర్భంగా జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్ని కల్లో కాంగ్రెస్ మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ప్రజల గోసకు కారణమైందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని, ఉపాధి కోసం మళ్లీ విదేశీ బాటలు పట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నల్లగొండ జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండిస్తే బిఆ ర్ఎస్ ప్రభుత్వంలో 43 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండించి దేశంలోనే తెలంగాణ పంట సాగులో మొదటి స్థానంలో నిలిచిన ఘనత బిఆర్ఎస్‌కే దక్కింద న్నారు. పదేళ్లలో అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లో కుప్పకూల్చారని ఆరోపించారు. జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ జీవితాంతం ఏనాడూ కూడా నిజాలు మాట్లాడలేదని , బిఆర్ఎస్‌పై అబం డాలు మోపుతూ పబ్బం గడుపుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో కోమటిరెడ్డికి ప్రజలే తగిన గుణ పాఠం చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆ ర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, జెడ్పి చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు కంచర్ల భూపా ల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నలమోతు భాస్కర్‌రావు, ఎంఎల్‌సి ఎంసి కోటిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, ఆలకుంట్ల నాగరత్నం రాజు, దేవ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్ డే



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల పరిధిలోని పెండ్లీ పాకుల, బాబులతండా, చింతకుంట్ల ఒకటవ అంగన్ వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయే షన్ దేను ఘనంగా అంగన్ వాడీ సిబ్బంది నిర్వహిం చారు. విద్యార్థులు ఆట వస్తువులతో బ్రెయిన్ డెవలప్‌మెంట్ ఏవి ధంగా జరుగుతుందో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదిత రులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతంతో సామిల్ దగ్ధం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : విద్యుత్ ఘాతంతో శనివారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీ నర్సింహ సామిల్ పూర్తిగా దగ్ధం అయింది. తెల్లవారుజామున సుమారు 5 గంటల ప్రాంతంలో సామిల్‌లో మంటలు చెలరేగినట్లు సమాచారం తెలుసుకున్న సామిల్ యజమాని కుమారుడు పసునూరి శేఖరాచారి ఫైర్ ఆఫీస ర్లకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి ఫైర్ ఇంజన్‌తో మంటలు ఆర్పినట్లు తెలిపారు. సుమారు రూ. 50లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు సామిల్ యజమాని పసునూరి జగదీశ్వరాచారి తెలి పారు.

## టిఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ హక్కుల కోసం

ప్రజాపక్షం/నందికొండ : నందికొండ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని హిల్ కాలనీలో కౌన్సిలర్ ఉద్యమకారుడు హీరేకర్ రమేష్ జి, పైలాన్ కాలనీలో షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో తెలం గాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన టిఆర్ఎస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తా మని టిఆర్ఎస్ జెండా పుట్టిందే తెలంగాణ రాష్ట్ర హక్కుల కోస మని గత అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన ఓటింగ్ కంటే ఇప్పుడు జర గబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అంతకంటే రెట్టింపు ఓటింగ్ శాతం తీసుకువస్తామనే దృఢ సంకల్పంతో ఉన్నామని అన్నారు. ఈ కార్య క్రమంలో నకిరేకంటి సైదులు,మూడవత్ లక్ష్మణ్ నాయక్, నజీర్, మన్సూర్, శేఖరా చారి, రామస్వామి, మహేష్ వీరయ్య,పి శ్రీను,కొండలు, షేక్ దావూద్ అలీ, ప్రసాద్ ఏసు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డి వాములు దగ్ధం

ప్రజాపక్షం/గుండాల : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం తుర్లపాపురం గ్రామానికి చెందిన ఉప్పల వీరస్వామి, ఉప్పల సత్తయ్య, లింగమల్లులకు చెందిన మూడు గడ్డి వాములు ప్రమాదవశాత్తు శనివారం దగ్ధం కావడం జరిగింది. గడ్డివాములు దగ్ధం అవుతున్న తరుణంలో రైతులు వారి మోటార్ల ద్వారా నీటిని చల్లి వాటిని ఆర్పడం జరిగింది.

## మూడు రోజులుగా నీటి విడుదల



ప్రజాపక్షం/చందంపేట : నల్గొండ జిల్లా చందంపేట మండలానికి డిండి ప్రాజెక్టు నుండి గత మూడు రోజులుగా నీటి విడుదల కొనసాగు తుండడంతో ఉమ్మడి చందంపేట మండలంలోని చెరువులు, కుంటలు నిండి నీటి సమస్య తీర నుంది. మండలంలో వర్షాభావ పరిస్థితుల వలన చెరువులు, కుంటలు నీరు లేక ఎండి పోతున్న తరుణంలో దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడి ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేసే నీటి కొరత ఉండదని తెలపడంతో ప్రాజెక్టు నుండి గత మూడు రోజులుగా నీటిని విడుదల చేయడం చెరువులు, కుంటలకు నీరు కాలువల ద్వారా తరలడం జరుగు తుంది. డిండి ప్రాజెక్టు నుండి నీటి విడుదల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మతతత్వ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న మతతత్వ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు.శనివారం మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశం యమగాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా యాకూబ్ మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను సహజ వనరులను కేంద్రప్రభుత్వం కార్పొరేట్ల పరం చేస్తుందన్నారు.కార్మికులు పోరాడి సాధించుకున్నహక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులను కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్, దోసపాటి భిక్షం, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, సోమయ్య, పటాన్, మహబూబ్ అలీ, సుధాకర్, గూడెపు లక్ష్మయ్య,జిలకర పెంటయ్య, గుండెబోయిన సముద్రం పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 27, 2021 నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పుట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు కృషి చేసి తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెందినది అని మనమందరం ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలవాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్, ఎన్నబోయిన ఆంజనేయులు, రాజేందర్ రెడ్డి , చింతల కిష్టయ్య,బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు గోమారు సుధాకర్ రెడ్డి, చెన్న మహేష్, అందే శంకర్, కాజా అజీముద్దీన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్, కుశంగల రాజు, ఇక్బాల్ చౌదరి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజసేవే సంజీవని హాస్పటల్ లక్ష్యం

**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో అత్యంత ఆధునిక సదుపాయాలతో నిర్మించిన సంజీవని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవ నిరతితో గత కొద్ది కాలంగా ఎంతో మంది పేద గర్భిణి మహిళలకు ఉచితంగా కాన్పులు నిర్వహిస్తున్నారు. శనివారం సైదాబాద్‌కు చెందిన చినిపిలి మౌనిక ఇద్దరు కవలపిల్లలకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డలు క్షేమంగా ఉండడం పట్ల తల్లితండ్రులు బంధువులు డా. కృష్ణను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా కృష్ణ మాట్లాడుతూ పేద వాడికి ఆరోగ్యం అందని ద్రాక్షలా మారుతునన తరుణంలో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తెల్ల రేషన్ కార్డు దారులకు సంజీవని ఆసుపత్రిలో ఉచితంగా కాన్పులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అత్యవసర వైద్యం కోసం దేవరకొండ నుండి హైదరాబాద్‌కు వెళ్లే పేదలకు అంబులెన్స్ సర్వీస్ ఉచితంగా అందుబాటులో ఉంటుందని ఇక నుండి వేలకు వేలు వైద్యం కోసం ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా సాధారణ ఖర్చుతో ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాలు సంజీవని ఆసుపత్రి కల్పిస్తుందని ప్రజలంతా ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఇంద్రియాల గ్రామానికి చెందిన పావనపు రజింత్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాన్ని శనివారం మాజీ సర్పంచ్ బండి కృష్ణ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బుడిగ జంగాల నాయకులు రెవెల్లి చంద్రయ్య, రెవెల్లి స్వామి, యాదగిరి బుడిగజంగాలు గ్రామ అధ్యక్షులు రెవెల్లి యాదగిరి, రెవెల్లి వెంకటేష్, పోవనపు నరసింహ, పోవనపు నగేష్, రెవెల్లి లింగస్వామి, రెవెల్లి ప్రభాకర్, రెవెల్లి అశోక్, పర్వతం రాజేష్, పోవనపు బాలయ్య, రెవెల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధికూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** ఎండల తీవ్ర దృష్ట్యా ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలు వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడివో కన్నతరెడ్డి వనజ అన్నారు.శనివారం మండల కేంద్రంలో జరుగుతున్న చెరువు పూడికతీత పనులను ఆమె పరిశీలించి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మంచినీరు అందచేశారు.ఈ సందర్భంగా ఎంపిడివో వనజ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వారి సహకారంతో పని ప్రదేశంలో షెడ్ నెట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో ఎంపివో మౌలానా, ఏపివో సురేష్, ఈసీ సుజాత, టిఏ శిరీష, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, బిల్ కలెక్టర్ పవన్, జీపీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



## 29న బిఆర్ఎస్ రోడ్డు షో



**ప్రజాపక్షం/దేవరకొండ :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్డు షోను ఈనెల 29న డిండి చందంపేట, నేరేడుగొమ్ము మండలాలలో నిర్వహించడం జరుగుతుందని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం పట్టణంలో డిండి, నేరేడుగొమ్ము, చందంపేట మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిండి, చందంపేట, నేరేడుగొమ్ము మండలాలలో జరిగే రోడ్డు షోలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. కేసీఆర్ తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు, లోకసాని తిరుపతయ్య, ఎంపిపి నసహాదారుడు మాధవరం జనార్ధన్‌రావు, మాజీ ఎంపిపి గోవిందు నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, బాలయ్య, లోక్యా, రాములు, రవీందర్, మోహన్‌కృష్ణ, శివ, వెంకటయ్య, ప్రశాంత్, రవి, వెంకటయ్య, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## కృష్ణారెడ్డి ప్రచారాన్ని విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/డిండి :** ఈనెల 29 సోమవారం సాయంత్రం 4 గంటలకు డిండి మండల కేంద్రంలో నిర్వహించే నల్గొండ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ప్రచార కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, సూర్యపేట ఎంఎల్ఏ గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్, పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిలు హాజరవుతున్నారని ఈ కార్యక్రమ విజయవంతానికి బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ఎంపిపి, పిఏసిఎస్ చైర్మన్లు, గ్రామ మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు, రైతులు హాజరుకావాలని కోరారు.

## ఛాయా సోమేశ్వరాలయాన్ని సందర్శించిన హైకోర్టు చీఫ్ జస్టిస్



**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ పట్టణంలోని పానగల్ లో గల శ్రీ ఛాయా సోమేశ్వరాలయాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక ఆరాదే శనివారం సందర్శించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో చీఫ్ జస్టిస్, హైకోర్టు జడ్జెస్‌కి వేద పండితులచే పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం చీఫ్ జస్టిస్ గర్భగుడిలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ మాట్లాడుతూ ఇలాంటి ప్రాచీన దేవాలయాలను మనం కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞాపకాన్ని అందజేసి ఆలయ విశిష్టతను, చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జెస్ బి. విజయసేన్ రెడ్డి, టి. వినోద్ కుమార్, కె లక్ష్మణ్, జిల్లా జడ్జ్ ఎం. నాగరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంత రెడ్డి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, ఏఎస్పి రాములు నాయక్, డిఎస్పి శివరాం రెడ్డి, ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ అర్చకులు అజయ్ కుమార్, ఉదయ్ కుమార్, రామలింగేశ్వర శర్మ, సోమశేఖర్, రవి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు గులాబి జెండాను ఎగురవేసి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో ఉద్యమాలు చేసిందని, ప్రత్యేక రాష్ట్రం సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, పార్టీ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు మిట్ట వెంకటయ్య గౌడ్, ఆరె శ్రీధర్ గౌడ్, అంకం నర్సింహ, గడ్డం చంద్రం, బండి వాసు, బిట్టు కుమార్, కొన్యాల నర్సింహారెడ్డి, దండబోయిన వీరేశం, మటూరి బాలయ్య, కన్నప్ప, ఉప్పలయ్య, గ్యాదపాక క్రాంతి, శ్రీను, గడ్డమీది రాజాలు, బుడిగె సత్తయ్య, నజీర్ తదితరులున్నారు.

## రైతులు పంట పొలాలకు నిప్పు పెట్టవద్దు

(మొదటి పేజీ తరువాయి)

కల్పించారు. రైతులు వరి పొలాలకు నిప్పు పెట్టవద్దని సూచించారు. హరితహారం మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని, హరితహారం మొక్కలకు నిప్పు పెడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్‌లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎఎస్ఐ శ్రీనివాసరెడ్డి, ఎంపీవో భూపాల్‌రెడ్డి, ఎవో అనిల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, బిఎల్‌వోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, రైతులు రణబోతు వీరారెడ్డి, కుందూరు నర్సిరెడ్డి, రామిరెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన తిరుకల్యాణ మహోత్సవాలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి ఆలయం నందు జరుగుతున్న అధ్యయన తిరుకళ్యాణ మహోత్సవములు శనివారం తొమ్మిదవరోజు ముగిశాయి.మహోత్స వ ములలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ,బాలభోగం,తీర్థగోష్టి,శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారికి, రాజ్య లక్ష్మీ , నరసింహస్వామివారికి, ఆళ్వారులకు స్నాపనము, శతఘటాభిషేకం, ఆరగింపు పూజలను నిర్వహించడం జరిగింది. దేవాలయంలో హుండి ఆదాయాన్ని లెక్కించగా రూ.71,510ల ఆదాయం వచ్చినట్లు పరిశీలకులు టి.వెంకట చలపతి తెలిపారు. స్వామివారికి,అమ్మవారికి పవళింపు పవళింపు సేవ నిర్వహించారు.కార్యక్రమంలో ఈవో ఎమ్.పి లక్ష్మణ్ రావు, యజ్ఞా చార్యులు, ముడుంబై పవన్‌కుమార చార్యులు,శ్రీనివాసాచార్యులు,లక్ష్మీ నరసింహచార్యులు,మధుసూధనచార్యులు,నప్పగిరిచార్యులు,రంగా చార్యులు,ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు,మనోహర చార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, నరసింహారావు,గురవయ్య,బత్తిని వీరబాబు,పార్థనబోయిన గంగయ్య,వేముల నరసింహారావు,మేరిగ కవిత,ఆలయ సిబ్బంది, భక్తులు, పాల్గొన్నారు.

## కామ్రేడ్ గోవిందు ఆశయాలను సాధిద్దాం



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** కామ్రేడ్ వీసాల గోవిందు ఆశయాలను సాధిద్దామని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య అన్నారు.శనివారం మండలంలోని వెలిదండ గ్రామంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ వీసాల గోవిందు 13వ వర్థంతిని పురస్కరించుకుని ఆయన స్తంభంపై జెండాను పార్టీ గ్రామ కార్యదర్శి మేకల కనకారావు జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ కామ్రేడ్ గోవిందు తుదిశ్వాస విడిచినంత వరకు సిపిఐ(ఎంఎల్) న్యూడెమో క్రసీ పార్టీలో నాయకత్వం వహిస్తూ ప్రజలకు అందుదండగా ఉంటూ నూతన ప్రజాస్వామ్య విప్లవం కోసం ప్రతిఘటన పోరాటాల వారసత్వం పుచ్చుకుని దోపిడి లేని సమాజం కోసం పాటు పడ్డాడన్నారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరిలోయ ప్రతి ఘటన పోరాటాలలో తాను భాగస్వాములై పోలీస్ దాడులను,చిత్రహింసలను ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డ వ్యక్తి కామ్రేడ్ గోవిందు అన్నారు.కార్యక్రమంలో ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్, మాజీ సర్పంచ్ మాశెట్టి అంజయ్య, నాయకులు కామళ్ల శ్రీను,పెద్ద సాంబయ్య,కారింగుల బ్రహ్మయ్య,వల్లభదాసు లచ్చయ్య,చింతమల్ల అంజయ్య, పోటు శ్రీహరి, మంగమ్మ,గుండు సైదులు,లక్ష్మయ్య,జిలకర ముత్తయ్య,వల్లపుదాసు కుమరయ్య,తాలూరి సూర్యం,చామకూరి వెంకటి, పుల్లమల్ల సైదులు,పర్వతాలు,ఎల్లమ్మ పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** వేసవి దాహార్తిని తీర్చేందుకు నేడు పట్టణ కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు శని వారం నిర్వాహకులు తెలిపారు. నిత్యం చేనేత వస్త్రాల వినియోగదారులతో ప్రయాణికులతో ఇతర వ్యాపారస్తులతో రద్దీగా ఉండే పట్టణంలో ప్రతి సంవత్సరం వేసవికాలంలో శ్రీ పాండురంగ స్వామి భజన మండలి ఆధ్వర్యంలో అందరికీ అందుబాటులో ఉండేలా సొసైటీ ప్రక్కన చలివేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు భజన మండలి అధ్యక్షులు చక్రాల నర్సింహ్మ, ప్రధాన కార్యదర్శి పుప్పాల నాగేశ్వర్‌లు తెలిపారు.